'డబ్బులన్నీ షేర్‌మార్కెట్‌లో పెట్టా..'

విచారణలో యూనియన్ బ్యాంకు మేనేజర్

వినాయక్‌నగర్, జూలై 23: ఖాతాదారులకు మంజూరైన లోన్‌డబ్బులను కాజేసిన శివాజీనగర్‌లోని యూనియన్ బ్యాంకు మేనేజర్‌ను పోలీసులు విచారిస్తున్న విషయం తెలిసిందే. బాధిత ఖాతాదారులు ఠాణాలో ఉన్న బ్యాంకు మేనేజర్‌ను కలిసి తమ డబ్బులు సంగతి ఏంటని అడిగితే తీసుకున్న డబ్బులన్నీ షేర్ మార్కెట్‌లో పెట్టానని, ఆ డబ్బులు మొత్తం నష్టపోయానని సమాధానమిచ్చాడు. షేర్లు కొనుగోలు చేసిన పత్రాలను పోలీసుల ముందు ఉంచడంతో అందరూ కంగుతిన్నారు. ప్రతిఒక్కరి నుంచి పోలీసులు వేర్వేరుగా ఫిర్యాదు తీసుకోవడమే కాకుండా ఎవరి వద్ద నుంచి ఎంత మొత్తంలో మేనేజర్ డబ్బులు తీసుకున్నాడనే పూర్తి సమాచారంతో బ్యాంకు స్టేట్‌మెంట్‌ను కలిపి నగర సీఐ నరహరి స్వయంగా రికార్డు నమోదు చేసుకొన్నారు.అనంతరం బాధితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ను బట్టి బ్యాంకు మేనేజర్‌ను తెలుసుకొని క్రాస్ చెక్ చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

వినాయక్‌నగర్, జూలై 23: నగరంలోని 18 చోట్ల ట్రాఫిక్ పోలీసులు మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ,సీఐ వెంకట నారాయణ ఆధ్వర్యంలో రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపిన వారి తో పాటు సెల్‌ఫోన్ మాట్లాడుడూ వెహికిల్ నడిపిన వారిని గుర్తించి పట్టుకున్నారు. మొత్తం 52 వాహనాలను సీజ్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీజ్ చేసిన వాహనాల వివరాలను ఆర్టీఏ అధికారులకు పంపిస్తామని ట్రాఫిక్ సీఐ పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి

ఖలీల్‌వాడి, జూలై 23: ప్రజా సమస్యలపై ప్రతి ఒక్కరూ పోరాడడానికి తరలిరావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి సొంతగా మెజార్టీ రాకున్నా మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి స్థితికి నెట్టివేయబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పేరోజులు త్వరలో వస్తాయని హెచ్చరించారు. రమ, జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు, పెద్ది వెంకటి, రాములు పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్‌లో అగ్నిప్రమాదం

వినాయక్‌నగర్, జూలై 23: నగరంలోని ఆర్యనగర్‌లో ఉన్న ఓ సూపర్‌మార్కెట్‌లో మంగళవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని షాపులోపల చెలరేగిన మంటలను అదుపు చేశారు. అప్పటికే సూపర్‌మార్కెట్‌లో చాలా వస్తువులు, సామగ్రి పూర్తిగా కాలీ బుడిదయ్యాయి. విద్యుత్ మీటర్ నుంచి ఈ ప్రమాదం జరిగినట్లు షాపు యజమాని తెలిపాడు. లక్షలో ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుపగా, కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఎఫ్‌వో నర్సింగ్ రావు వెల్లడించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖలీల్‌వాడి, జూలై 23: జిల్లా కేంద్రంలోని దుబ్బ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని ఏడీ తోట రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంజీవయ్య కాలనీ, దుబ్బ, అంబేద్కర్‌కాలనీ, శివాజీచౌక్ తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని, వినయోగదారులు సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Vaidya Madhukar** S/o Vaidya Purushotham, Age 52 Yrs, Occ: Business, R/o.H.No.1-18-64/9/3, Vidya Nagar Street, Armoor Town and Mandal, Nizamabad District on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF PROPERTY

All that the RCC Roofed Residential house bearing Mpl.No.1-18-64/9/3 (Assessment No. 1126009376) constructed in Layout Plot No. 25 in Sy Nos.401/65 & 406 in L.P.No.69/95 admeasuring total site area of Plot No.34'-0" x 60'-0" =2040 Sq.fts equal to 226.66 Sq.Yds or 189.51 Sq.Mtrs out of which RCC Roofed Plinth area Ground Floor 1133 Sq.fts, First Floor 1133.00 Sft. Second floor 515 Sq.fts situated at Armoor town and Mandal, Nizamabad District within the limits of Municipality, Armoor, under the jurisdiction of Regn.District Nizamabad, Registration Sub District Armoor. **Bounded as below: North:** Plot No.24, **South:** Plot No.26, **East:** 50'-0" wide road, **West:** Plot Nos.23 & 18

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

'పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి'

మోర్తాడ్, జూలై 23: కమ్మర్‌పల్లి, మోర్తాడ్ మండలాల్లో మంగళవారం అదనపు కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా పర్యటించారు. రెండు మండలాల్లో ప్రజాపాలన సేవాకేంద్రాలను తనిఖీ చేశారు. వచ్చిన దరఖాస్తుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు బుక్స్, దుస్తులు వచ్చాయా, టీచర్లు ఎలా పాఠాలు చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాల శుభ్రతను పరిశీలించారు. విద్యార్థినులకు భోజనం అందించే విషయంలో పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. నాగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వరదకాలువ గట్టుపై ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ప్లాంటేషన్ బ్లాక్‌ను, ప్రకృతి వనాన్ని సందర్శించి వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. కమ్మర్‌పల్లి, మోర్తాడ్ ఎంపీడీవోలు రాజాశ్రీనివాస్, తిరుమల, ఎంపీవో శ్రీధర్ పాల్గొన్నారు.

నాగాపూర్ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

దుబ్బాకలో ఎరువుల కొరత

ధర్పల్లి, జూలై 23 : మండలంలోని దుబ్బాక గ్రామ రైతులకు ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం గ్రామానికి చెందిన రైతులు విలేకరులతో మాట్లాడుతూ.. వానకాలం ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎరువులు అందించకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. దుబ్బాకకు రెండు లారీల ఎరువులను పంపించినట్లు మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ పర్యటన

కంఠేశ్వర్, జూలై23 : నిజామాబాద్ కార్పొరేషన్ కమిషనర్ మకరంద్ నగరంలో మంగళవారం పర్యటించారు. ఉదయం దుబ్బ పీహెచ్‌సీ తనిఖీ చేశారు. దవాఖానలో అందుబాటులో ఉన్న మందులు, సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్య నిర్వహణపై వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో మొక్కను నాటారు. మధ్యాహ్నం ఎల్లమ్మగుట్టలోని గర్ల్స్ హైస్కూల్‌ను తనిఖీ చేసి విద్యార్థినులతో మాట్లాడి వసతులపై ఆరా తీశారు. పాఠశాలలలో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తండాల్లో పండుగల సందడి

సారంగాపూర్/ చందూర్, జూలై 23 : రూరల్ మండలంలోని మల్కాపూర్ తండాలో మంగళవారం తీజ్ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ జగదాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందూర్ మండలం మేడ్ పల్లిలో మంగళవారం శీతల్ పండుగను ఘనంగా జరుపుకోన్నారు.

నగరంలో ఈ నెల 28న నిర్వహించనున్న ఊర పండుగ నేపథ్యంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బండారు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. – సుభాష్‌నగర్, జూలై 23

డైనేజీ పనులకు భూమిపూజ

కంఠేశ్వర్, జూలై 23: నగరంలోని 19 వ డివిజన్ కంఠేశ్వర్, రోకడ హనుమాన్ ఆలయం వద్ద రూ. మూడు లక్షల నిధులతో సీసీ డైనేజీ, ప్రహరీ నిర్మాణ పనులకు మేయర్ దండు నీతూకిరణ్ మంగళవారం భూమిపూజ చేశారు.మేయర్ మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్లతో కలిసి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మీసాల సవిత, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న మేయర్ నీతూకిరణ్

'గిరిరాజ్'కు ఐఎస్‌వో గుర్తింపు

ఖలీల్‌వాడి, జూలై 23: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలకు అరుదైన గౌరవం దక్కింది. ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ మేనేజ్‌మెంట్ సిస్టిమ్‌లో కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు లభించింది. ఈ మేరకు ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డికి హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి శివయ్య సర్టిఫికెట్‌ను మంగళవారం అందజేశారు.

టీయూ కామర్స్ విద్యార్థుల ప్రతిభ

డిచ్‌పల్లి, జూలై 23 : ఓయూ కామర్స్‌విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 19, 20వ తేదీల్లో వాణిజ్య సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో తెలంగాణ వర్సిటీకి చెందిన ఎంకాం విద్యార్థులు ప్రతిభను కనబర్చి పలు బహుమతులు సాధించారు. సోలో డ్యాన్స్‌లో ఆర్.గంగోత్రి మొదటి, గ్రూప్ డ్యాన్స్‌లో డి.రాము బృందం ద్వితీయ బహుమతి పొందారు. వ్యాపార ప్రణాళిక తయారీలో బి.గోపాల్, హర్షవర్ధన్ ప్రత్యేక బహుమతితో పాటు కేస్ స్టడీస్‌లో ద్వితీయ బహుమతి సాధించగా..రిజిస్ట్రార్ యాదగిరి అభినందించారు.టీయూలోని ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌ను రిజిస్ట్రార్ యాదగిరి మంగళవారం తనిఖీ చేశారు. హాస్టల్ పరిసర ప్రాంతాలతోపాటు వంటగదిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

పోచారం భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కోటగిరి/ పొతంగల్/ రుద్రూర్/ మోస్రా(చందూర్), జూలై 23: కోటగిరి, పొతంగల్, రుద్రూర్, చందూర్ మండల కేంద్రాల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు చాక్లెట్, బిస్కెట్లను అందజేశారు.

కోటగిరిలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న నాయకులు

మల్కాపూర్ తండా చెరువు పరిశీలన

అలుగు మరమ్మతులు ప్రారంభించని కాంట్రాక్టర్‌పై గ్రామస్తుల ఆగ్రహం

సారంగాపూర్, జూలై 23: రూరల్ మండలంలోని మల్కాపూర్ తండా శివారులో ఉన్న మౌలాలి చెరువును నీటిపారుదల శాఖ ఈఈ అశోక్‌కుమార్, డీఈ బాల్‌రాజ్, ఏఈ నర్సయ్య మంగళవారం పరిశీలించారు. చెరువుకు చెందిన అలుగు కింద మరమ్మతుల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.18.5 లక్షల నిధులు మంజూరు చేయగా.. టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదు. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు, వీడీసీ సభ్యులు ఇరిగేషన్ అధికారులు, ప్రస్తుత ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు కాంట్రాక్టర్‌తో కలిసి మంగళవారం చెరువు అలుగును పరిశీలించారు. ఇప్పటివరకు ఎందుకు పనులు ప్రారంభించలేదని కాంట్రాక్టర్‌పై గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అలుగు కింద ప్రొటెక్షన్ వర్క్స్ వెంటనే ప్రారంభించాలని ఈఈ అశోక్‌కుమార్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అధికారుల వెంట మాజీ ఎంపీపీ అనూష, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, గ్రామపెద్దలు ప్రకాశ్‌నాయక్, మోతీనాయక్, వీడీసీ సభ్యులు ఉన్నారు.

తెలంగాణ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలి

డిచ్‌పల్లి, జూలై 23: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని, వర్సిటీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రధాన గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్సిటీల పరిస్థితి తల్లిదండ్రులు లేని కుటుంబంలా మారిందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వారు లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీయూకు ఏడాది నుంచి రెగ్యులర్ వీసీ లేక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ఇన్‌చార్జి వీసీలు కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైపు కూడా చూడడంలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు సాయికుమార్, అమృత్‌చారి, అనిల్, రాకేశ్, నవీన్, హరినాథ్, సమీర్, హరి కృష్ణ, మోహన్, అక్షయ్, లెనిన్, వినోద్, సంతోష్, నితిన్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ ప్రతినిధులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఆర్మూర్‌లో మొక్కలు నాటుతున్న ఏసీపీ బస్వారెడ్డి

ఆర్మూర్‌టౌన్/భీమ్‌గల్, జూలై23: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రక్షించాలని ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీధర్, ట్రాఫిక్ సీఐ రమేశ, కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ మున్నా, కౌన్సిలర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ, బాచన్‌పల్లి గ్రామాల్లో బృహత్ పల్లెప్రకృతి వనాన్ని ఎంపీడీవో సంతోష్‌కుమార్ సందర్శించారు. పల్లికొండలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. బాచన్‌పల్లిలో సంబంధిత సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు సంజీవ్, మోహన్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఈవోలను బదిలీ చేయాలని తీర్మానం

మాక్లూర్, జూలై23: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం చైర్మన్ బురోల్ల అశోక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఆలూర్ సొసైటీ నుంచి సీఈవోగా వచ్చిన మల్లేశ్‌ను పాలకవర్గ సభ్యులు, సిబ్బందికి పరిచయం చేశారు. సీఈవో సంతోష్ నుంచి మల్లేశ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన ఎంసీ సమావేశంలో పాలకవర్గం సభ్యులు పలు నిర్ణయాలను తీసుకున్నారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు సీఈవోలు సంతోష్‌కుమార్, విష్ణువర్ధన్‌ను బదిలీ చేయాలని కోరుతూ డైరెక్టర్లు తీర్మానం చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ శేఖర్, డైరెక్టర్లు, సీఈవో మల్లేశ్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల డీలర్ల నిరసన

నిరసన తెలుపుతున్న పెట్రోల్ బంకుల యజమానులు

బోధన్, జూలై 23: పెగడాపల్లికి సమీపంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన అన్నపూర్ణ కేఎస్‌కే పెట్రోల్ బంక్ యజమానిని బెదిరించటమే కాకుండా, ఆ బంక్‌కు పెట్రోలియం సరఫరాను నిలిపివేసిన ఆ కంపెనీకి చెందిన ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ పలువురు పెట్రోల్ బంక్‌ల యజమానులు మంగళవారం నిరసన తెలిపారు. పెట్రోల్ సరఫరా నిలిపివేసిన ఆ బంక్ వద్ద నిరసన తెలిపారు. బోధన్, నిజామాబాద్, బాన్సువాడలకు చెందిన బంక్‌ల యజమానులు పాల్గొన్నారు. ఐవోసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బోధన్ సీఐ చంద్ర వీరయ్యకు ఫిర్యాదుచేశారు. తెలంగాణ పెట్రోలియం డీలర్ల వ్యవస్థాపక అధ్యక్షుడు దినేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు రాజేశ్, క్రాంతి ఈ బంక్‌కు గత శనివారం వచ్చారని, ఆరు రోజులపాటు బంక్‌లో మ్యానువల్‌గా డెన్సిటీ ఎందుకు రాయలేదని, ఆ బంక్ డీలర్ శ్రీ లక్ష్మి భర్తను కొట్టడానికి ప్రయత్నించారని, అనుచిత పదాలతో మాట్లాడారని ఆరోపించారు.

'కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి'

మోర్తాడ్, జూలై23: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల నరేశ్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏకకాలంలో వ్యవసాయ రుణమాఫీ చేయాలని, రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బోగ దేవేందర్, గంగారెడ్డి, రాములు, రమాగౌడ్, శేఖర్, మురళీగౌడ్, మోహన్, ప్రకాశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరికి వెళ్తే పోలీసులకు సమాచారం అందించాలి

బాల్కొండ/ధర్పల్లి, జూలై 23: తాళం వేసిన ఇండ్లనే దొంగలు టార్గెట్ చేస్తున్నారని, వివిధ గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై యాసిర్ ఆరాఫత్, ధర్పల్లి ఎస్సై విక్రమ్ మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఇండ్లకు తాళం వేసి బయటికి వెళ్తునప్పుడు జాగ్రత్తగా ఉండాలని, పోలీస్‌స్టేషన్‌లో, పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎక్కడికైనా వెళ్లేటప్పుడు ఇంట్లో బంగారు ఆభరణాలు, డబ్బులు, ఖరీదైన వస్తువులు ఉంచరాదని, ఇంటిలోపల లైట్లు వేసి ఉంచాలని సూచించారు. ఏదైనా జరిగితే పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులు, లేదా 100కు డయల్ చేయాలని కోరారు.

PUBLIC NOTICE

General public is informed that my clients SMT. EMANDI KARUNASRI DEVI W/o. KUNDARAM CHANDRA SHEKAR, aged about (54) years, Occ: Govt. Employee, R/o. H.No.3-7-71, Kotagally, Nizamabad. T.S. have been entered into an agreement of sale of Open plot No. (70/B), being part of land comprised in Survey Nos. 1460, 1462, 1464, 1478 and 1481/ఆ, and 1483/ఆ of Nizamabad shivar, mandal and District Nizamabad situated in Ward No.(3), Trivarna Ganesha Colony-2, Nizamabad, admeasuring (200.00) Square Yards, Or (1627.22) Square meters, within the Municipal Limits of Nizamabad, from its absolute rightful owner Vendors 1) SRI BHAGWAN DAS GILDA S/o. RATANLAL GILDA, aged (75) years, R/o. Marwadigally, Nizamabad. T.S., 2) SRI RAMESH CHANDRA GILDA S/o. MADANLAL GILDA Alias MADANLAL GUPTA, aged about (66) years, Occu: Business, R/o. Marwadigally, Nizamabad T.S., through their GPA Agents 1) SRI KAIRAM KONDA RAM CHANDRAM S/o. NARAYANA, aged about (68) years, Occ:Business, R/o.Pragathi Nagar, Nizamabad T.S., 2) SRI RAMARTHY GANGADHAR S/o. GANGARAM, aged about (71) years, Occu: Agriculture, R/o.Shivajinagar, Nizamabad T.S., are the absolute owners & peaceful Possessor of Open plot No. (70/B), being part of land comprised in Survey Nos.1460, 1462, 1464, 1478 and 1481/ఆ and 1483/ఆ of Nizamabad Shivar, Mandal and District Nizamabad situated in Ward No.(3) at Trivarna Ganesh Colony-2, Nizamabad, admeasuring (200.00) Square Yards, OR (1627. 22) Square meters, within the Municipal Limits of Nizamabad.

Any person(s), Bank, Financial Institutions, Govt. Dept., or If anybody is having claim, right, mortgage, charge over the said property shall approach the undersigned within 7 days with all relevant document from the date of this publication, otherwise no claim will be entertained, thereafter my client will proceed for registration.

Sd/- D.NARENDHAR REDDY, Advocate
Nizamabad, Cell:9247824323

PUBLIC NOTICE

My clients 1)J.Arvind Rao S/o.Late. Vallabhshastri, age 56 years, Occ:Pvt.Service, R/o.H.No.432/41, Sainagar, Allwyan colony, Kukatpally, Hyderabad 2) J.Anil Kumar S/o. Late. VallabhShastri, age 63 years, Occ: Employee of A.P.Seeds Corporation, R/o.H.No.2-2-11, Khasabgalli, Nizamabad 3)J.Arun Rao S/o. Late VallabhShastri, age 76 years, Occ: Pvt. Service, R/o. H.No.432/41, Sainagar, Allwyan Colony, Kukatpally, Hyderabad have filed a suit before the PRL.Junior Civil Judge, Nizamabad in OS.No.228/2024 and the Hon'ble court, passed an interim order in IA.No.733/2024 restraining respondent No.1 to 4 i.e., 1) Produtoor Rajkumar Reddy 2) P.Srilatha Reddy 3) Smt. Loka Deepa Reddy, 4) Mittapally Shekar Goud in alienating the suit scheduled property mentioned below, so I call upon general public R5 to R9, as they have done previously through i.e., 5) Karee Vinod Kumar, 6) Sunkam Koteshwar 7) Pantukula Hari Prasad 8) Sheelam Goutham 9) Sheelam Srinu, in Os.No.37/2013 was pending, so I call upon the general public not to enter into any agreement of sale with the schedule of property mentioned below:

SCHEDULE "A"

a) Dry Agriculture land bearing Survey No.318/UU/2, admeasuring Ac.0.16 gts., situated at Goopanpally (V) Shivar, Nizamabad (M), Nizamabad District.
As bounded by:- North: Land of Sheelam Gangaram, **South:** Land of Purushotham Sold to Smt. P.Latha Reddy **East:** Land of K.Vinod Kumar & Worrey, **West:** Land of Smt. Govu Gangu Bai
b) Dry Agriculture land bearing Survey No.318/A/4, admeasuring Ac.0.17 gts., situated at Goopanpally (V) Shivar, Nizamabad (M), Nizamabad District.
As bounded by:- North: Land of Hari Prasad sold to P.Raj Kumar Reddy, **South:** Land of Koteshwar Rao Sold to Smt. L.Deepa Reddy **East:** Land of K.Vinod Kumar, **West:** Land of Smt. Gangu Bai
c) Dry Agriculture land bearing Survey No.318/A/2, admeasuring Ac.0.17gts., situated at Goopanpally (V) Shivar, Nizamabad (M), Nizamabad District
As bounded by:- North: Land of R.Purshotham sold to Smt.P.Srilatha Reddy, **South:** Land of Vinod Kumar Sold to M.Shekar Goud, **East:** Land of K.Vinod Kumar, **West:** Land of Smt. Govu Gangu Bai.
d) Dry Agriculture land bearing Survey No.318/UU/1, admeasuring Ac.0.17 gts., situated at Goopanpally (V) Shivar, Nizamabad (M), Nizamabad District.
As bounded by:- North: Land of Koteshwar Rao sold to Smt.L.Deepa Reddy **South:** Land of Punnaiah and others, **East:** Land of Vendor (K.Vinod Kumar) **West:** Land of Smt.Govu Gangu Bai.

This is the information given to the General Public.
Date: 23-07-2024, Nizamabad

Sd/- T.GANGADHAR, D.VENU & P.DILIP, Advocates, **NIZAMABAD,**

ఆరు గ్యారంటీల అమలు చేయాలంటూ

రేపటి నుంచి నిరసనలు

ఆర్మూర్‌టౌన్, జూలై23: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25 నుంచి నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తామని భారత రైతు కూలీ సంఘం (బీఆర్‌సీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొట్ల రాజు అన్నారు. పట్టణంలోని ప్రెస్ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 25 నుంచి వచ్చేనెల 15 వరకు మండల, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

29న చాగంటి ప్రవచనం

బోధన్, జూలై 23: ప్రముఖ ప్రవచన కర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పట్టణంలోని శ్రీ విజయసాయి హైస్కూల్‌కు ఈనెల 29న రానున్నారు. 'విలువలతో కూడిన విద్య' అంశంపై ప్రవచనం ఇస్తారని ఆ హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కృష్ణమోహన్, పీఆర్వో ఐఆర్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు.

బాధ్యతల స్వీకరణ

ఆర్మూర్‌టౌన్, జూలై23: ఆర్మూర్ కోర్టులో కోర్టు పబ్లిక్ ప్రాసిక్య